రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## హకీంపేట్ ఆర్టీసి డిపోలో పోస్టర్ ఆవిష్కరణ

-శ్రీరామనవమి సందర్భంగ భద్రాద్రి శ్రీసీతారాముల కల్యాణ తలంబ్రాలు ఇంటికిచేర్చేలా ఆర్టీసిసేవలు

**శామీర్‌పేట, మార్చి 26, ప్రభాతవార్త:**

తెలంగాణరాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ఆధ్వర్యంలో హకీంపేట్ ఆర్టీసిడిపోలో శ్రీరామనవమి సందర్భంగా భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణతలంబ్రాలు టిఎస్ఆర్టీసిద్వారా ఇంటివద్దకే సులువుగా అందించేలా ఆర్టీసి ఏర్పాట్లుచేస్తుందని డిపోమేనేజర్ భవభూతి తెలియజేశారు. బుధవారం శామీర్‌పేటమండలంలోని హకీంపేట్ ఆర్టీసిడిపోలో తలంబ్రాలు ఆర్టీసిద్వారా అందించే విషయంపై పోస్టర్‌ను డిపో మేనేజర్ భవభూతి ఆవిష్కరించారు. భద్రాద్రిలో జరిగే శ్రీరామనవమి రోజున శ్రీసీతారాముల కల్యాణానికి వెళ్లలేని భక్తుల కోసం తలంబ్రాలు నేరుగా ఆర్టీసి ద్వారా ఇంటికి చేర్చటం జరుగుతుందన్నారు. ఆర్టీసి వారికి 151రూపాయలు చెల్లించి బుక్‌చేసుకున్న తలంబ్రాలు అందించనున్నట్లు రుసుం చెల్లించిన వారు రశీదుపొందాలని డిఎం భవభూతి సూచించారు. ఈకార్యక్రమలో అసిస్టెంట్ మేనేజర్ విజయ్‌కుమార్, సంజీవ్ ఎడిసి, సుభాను, శ్రీనివాస్, డిపో మార్కెటింగ్ ఎక్జుక్యూటీవ్స్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళాసంఘాలకు వడ్డీలేని ఋణాలు

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26, ప్రభాతవార్త:**

మహిళాసంఘాలకు వడ్డీలేని ఋణాలు ప్రభుత్వం విడుదలచేసిందని జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రజాప్రభుత్వంద్వారా మహిళలకు అధికప్రాధాన్యత ఇస్తూ, ఇందిరామహిళాశక్తిపథకం అమలుచేస్తూ మహిళా అభ్యున్నతికి అనేకరకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులోభాగంగా మహిళాసంఘాలకు వడ్డీలేని ఋణాలు అందిస్తుందని తెలిపారు. వికారాబాద్‌జిల్లాలో మొత్తం 10,805సంఘాలకుగా ను ఏప్రిల్ 2024నుండి జనవరి 2025వరకు బ్యాంకులింకేజి, స్త్రీనిధిఋణాలకు రూ.20.35కోట్లు మంజూరుచేయడం జరిగిందని తెలిపారు. మహిళాసంఘాలసభ్యులు హర్షంవ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి దనసరి అనసూయ (సీతక్క)కి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. మహిళాసంఘాల అభివృద్ధికి కృషిచేస్తున్న గ్రామీణాభివృద్ధిసంస్థ జిల్లా అధికారయంత్రాంగానికి కృతజ్ఞతలుతెలిపారు.

## ఆలయాన్ని అన్నిహంగులతో తీర్చిదిద్దుతా..!

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



అయ్యప్ప ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, మార్చి 26, ప్రభాతవార్త:**

తెలంగాణలో కనీవినీ ఎరుగని రీతిలో నందిగామ అయ్యప్ప పుణ్యక్షేత్రాన్ని అన్ని హంగులతో, భక్తులకు సౌకర్యవంతమైన రీతిలో తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టంచేశారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలో అయ్యప్ప విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నందిగామలో ఆలయ అభివృద్ధికి చేయూతనందించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికచింతనను అలవర్చుకోవాలన్నారు. అయ్యప్ప ఆలయానికి పునాదివేసిన గురుబ్రహ్మ కీర్తిశేషులు సతీష్‌నాయర్ గురుస్వామి సేవలను కీర్తించారు. అంతకుముందు నందిగామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేకు శాలువవేసి సన్మానించారు. కార్యక్రమంలోఅయ్యప్ప ఆలయకమిటీ అధ్యక్షుడు జిల్లెల్ల బాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, నవపేట్ రవీందర్‌గౌడ్, తులసిరామ్, జ్ఞానేశ్వర్, దేవాలయ కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షాకేంద్రాలను తహసీల్దార్ తనిఖీ



పదోతరగతి పరీక్షాకేంద్రాన్ని తనిఖీచేస్తున్న తహసీల్దార్

**కొడంగల్, మార్చి 26, ప్రభాతవార్త:**

కొడంగల్ పట్టణంలో కొనసాగుతున్న పదోతరగతి పరీక్షాకేంద్రాలను తహసీల్దార్ విజయ్‌కుమార్ తనిఖీచేశారు. బుధవారం పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ బాలుర, బాలికల ఉన్నతపాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్షాకేంద్రాలను తహసీల్దార్ తనిఖీచేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశంలేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా బుధవారం జరిగిన పరీక్షకు 12మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ రాంరెడ్డి తెలిపారు. ఇదిలావుండగా పదోతరగతి పరీక్షలనేపథ్యంలో పరీక్షాకేంద్రాల దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. పరీక్షలదృష్ట్యా జిరాక్స్ కేంద్రాలను పోలీసులు మూయించారు.

## రాష్ట్రమంత్రి సీతక్కను కలిసిన పారిశుధ్య కార్మికులు



రాష్ట్రమంత్రి సీతక్కను కలిసిన ఐఎఫ్‌టియు నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), మార్చి 26, ప్రభాతవార్త:**

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కను ఐఎఫ్‌టియు నాయకులు, పారిశుధ్య కార్మికులు కలిసి వేతనాలుసకాలంలో అందేలాచూడాలని, పెండింగ్‌లో ఉన్న కార్మికులవేతనాలు చెల్లించటానికి చర్యలుతీసుకోవాలని ఐఎఫ్‌టియునాయకులు, పారిశుధ్యకార్మికులు వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం శామీర్‌పేట, కీసర మండలాల పారిశుధ్యకార్మికులు, ఐఎఫ్‌టియునాయకులు పలువురు మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. మేడ్చల్‌జిల్లాలోని కొన్ని మున్సిపాల్టీల్లో 5నెలలనుంచి గ్రామపంచాయతీల్లో 3నెలలనుంచి వేతనాలు అందటంలేదని పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి సీతక్కకు తెలియజేశారు. దీనికి మంత్రి సీతక్క సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పెండింగ్‌లో ఉన్న పారిశుధ్యకార్మికుల వేతనాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు ఐఎఫ్‌టియునాయకులు తెలిపారు. న్యాయంచేయాలని కార్మికులను ఆదుకోవాలనికోరటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్రనాయకులు శ్రీనివాస్, శివబాబు, అనురాధ, యాదగిరి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.శ్రీకాంత్, మండలనాయకులు నాగరాజు, వెంకటేశ, బాలయ్య, శారద, శామీర్‌పేట, కీసర మండలాల పారిశుధ్యకార్మికులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణకు రైతులను చైతన్యం చేయాలి

-మేడ్చల్‌జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి



సమావేశంలో పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 26, ప్రభాతవార్త:**

వరిధాన్యం సేకరణ కోసం రైతులను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని, వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి ఆరబెట్టి కొనుగోలుకేంద్రాలకు తీసుకవచ్చేలా రైతులను అధికారులు చైతన్యం చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. పౌరసరఫరాల మేనేజర్ ఎల్.సుగుణబాయి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా సహకార అధికారి వెంకట్‌రెడ్డి, సొసైటీ చైర్మన్‌లు ఆర్.మధుకర్‌రెడ్డిలు, ధాన్యం కొనుగోలుకేంద్రాల ఇన్‌చార్జిలు, రైస్‌మిల్లుల యజమానులతో జిల్లాలో యాసంగిపంటకు సంబంధించి ధాన్యం సేకరణ కోసం సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యం కొనుగోలుకేంద్రాలకు క్రమపద్ధతిలో వచ్చేవిధంగా చూడాలన్నారు. ఇతరరాష్ట్రాలనుంచి వడ్లురాకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. సన్నవడ్లకు, దొడ్డువడ్లకు వేరువేరుగా సేకరణకు కేంద్రంలో ఏర్పాట్లు చేసుకోవాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ధాన్యం కొనుగోలుకేంద్రాల వద్ద ప్రభుత్వ నియమాల ప్రకారం అన్నిరకాల ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. రైతులు వడ్లను అమ్మిన 48గంటల్లో రైతుల ఖాతాల్లో రూపాయలు జమ నేరుగా జరిగేలా చూడాలన్నారు. ఈసమావేశంలో వారితో పాటు సంబంధిత అధికారులు, చైర్మన్లు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, రైస్‌మిల్లుల యజమానులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలులో రేవంత్ సర్కార్ విఫలం

-శ్రీశైలం నుంచి నీటిని తరలిస్తున్నా పట్టింపులేదు
-ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలి
-కొడంగల్‌లో అక్రమ ఇసుకదందా..అక్రమకేసులను నిలిపివేయాలి
-మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, మార్చి 26, ప్రభాతవార్త:**

ఎన్నికలకుముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలంచెందిందని కొడంగల్‌మాజీఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం పట్టణం లోని బిఆర్ఎస్‌నాయకులు న్యాయవాది మధుసూదన్‌నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏపి సిఎం చంద్రబాబుకు సన్నిహితంకావడంతో శ్రీశైలం జలాశయం నుంచి నీటిని ఆంధ్రాకు తరలించుకుపోతున్నా అడ్డుకోవడం లేదని విమర్శించారు. శ్రీశైలంనుంచి నీరు ఆంధ్రాకు తరలించుకుపోతుండడంతో తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం కరువుతెచ్చిందని ఆరోపించారు. రిజర్వాయర్ల నిర్మాణపనులు పూర్తిచేయకపోవడంతో తాగు, సాగునీటికష్టాలు దాపురిస్తున్నాయని అన్నారు. గత 10ఏళ్ళ బిఆర్ఎస్ పాలనలో తాగు, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రప్రజలు సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అమలుచేస్తామన్న ఆరుగ్యారెంటీల్లో కేవలం మహిళలకు ఉచితబస్సు ప్రయాణం తప్ప మిగతా గ్యారెంటీలు ఎక్కడా అమలుకావడం లేదన్నారు. రైతుభరోసా, రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. ఓపక్క ఎండినపంటలు మరోపక్క ఇటీవల కురిసిన అకాలవర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.30వేల నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రానున్న ఉగాదిపండుగకురైతులు సంతోషంగా ఉండేందుకు రైతుభరోసా, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరిగేలా చర్యలుతీసుకోవాలన్నారు. సిఎం ఇలాఖా కొడంగల్‌నియోజకవర్గంలో అక్రమ ఇసుక దందాలు, భూదందాలు జరుగుతున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. తాము కేసులు పెడితే పోలీసులు తీసుకోవడం లేదని, తాముపెట్టిన కేసులపై చర్యలులేవని, ప్రశ్నిస్తే అక్రమకేసులను పెడుతున్నారని దౌల్తాబాద్‌లో పెట్టిన అక్రమకేసులను వెంటనే విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, మాజీ మున్సిపల్‌కౌన్సిలర్ మధుసూదన్, విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీసర్పంచ్ రమేష్‌బాబు, కోట్లయాదగిరి, మహేందర్‌రెడ్డి, శేరినారాయణరెడ్డి, నర్మదా కిష్టప్ప, నవాజ్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

-నూతన కార్యాలయ భవననిర్మాణ పనుల పరిశీలన



నూతన భవననిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి

**శామీర్‌పేట, మార్చి 26, ప్రభాతవార్త:**

మూడుచింతపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి తనిఖీచేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను తనిఖీచేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ధరణికి సంబంధించి పెండింగ్‌వివరాలపై ఆయన ఆరాతీసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ధరణిలో ఎన్నిపెండింగ్‌లో ఉన్నాయని తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డిని అడిగితెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరగా క్లియర్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆతరువాత మూడుచింతలపల్లి మండలకేంద్రంలో నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవననిర్మాణ పనులను జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. నిర్మాణపనులు పూర్తికావస్తున్నందున అన్నిఏర్పాట్లు, సౌకర్యాలు ఉండేవిధంగా చూడాలని అన్నారు. దీనిలో మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా వాహనాల వేలం

-జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



వేలం పాటలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:**

పారదర్శకంగా, న్యాయమైన రీతిలో వదిలివేయబడిన, గుర్తు తెలియని 148 వాహనాల వేలంపాట నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లాపోలీస్ శిక్షణకేంద్రంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 148వాహనాల బహిరంగవేలం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వేలంప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, న్యాయమైన రీతిలో నిర్వహించబడిందని, అందరూ స్వేచ్ఛగా పాల్గొని న్యాయమైన ధరలకు వాహనాల ు కొ నుగోలుచేసేందుకు అవకాశం కల్పించబడిందని చెప్పారు. ఈ వాహనాలపై ఎవరికైనా యాజమాన్యహక్కులు ఉంటే, వారుగతంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశంకల్పించబడిందని, నిబంధనలక నుగుణంగా దర్యాప్తు చేసిన తర్వాతనే వేలంచేపట్టినట్లు ఎస్పీ వివరించారు. ఈకార్యక్రమంలో వాహనాల వేలం కమిటీ చైర్మన్ జిల్లా అదనపు ఎస్పీ టి.వి.హ నుమంత్‌రావు, ఏఓ జోతిర్మణి, ఏఆర్ డిఎస్పి వీరేష్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## సంస్కృతి టౌన్‌షిప్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 26, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్‌కు చెందిన పలువురు అసోసియేషన్ సభ్యులు బుధవారం కాంగ్రెస్‌పార్టీ సినీయర్‌నాయకుడు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరినవారిలో సంస్కృతి టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి ఇందిరా ప్రియదర్శిని, కార్యవర్గసభ్యులుఅనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్‌విమల, సుప్రజ, దీలిప్‌తదితరులన్నారు. కార్యక్రమంలో టౌన్‌షిప్‌అసోసియేషన్‌మాజీఅధ్యక్షుడు శ్రీగిరివెంకట్‌మాధవ్ రెడ్డి, బద్దంవెంకట్‌రెడ్డి, శ్యామల, మున్సిపల్‌పార్టీ ప్రధానకార్యదర్శి మెట్టుగణేశ్, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఎం.రాజేశ్‌రెడ్డి, మెట్టునర్సింహారెడ్డి, బద్దంనర్సింహారెడ్డి, ఇటిక్యాల రామకృష్ణారెడ్డి, యుగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26, ప్రభాతవార్త:**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రబి సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొ నుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యానాయక్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రబీ సీజన్ వరి కొ నుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, రబీలో వరి కొనుగోలు కేంద్రాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రబీ వరికొనుగోలు ప్రణాళికప్రకారం ముందస్తు చర్యలుతీసుకోవాలని, మిల్లులకు తేమలేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తరలించేవిధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. జిల్లాలో 128వరి కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతరఏర్పాట్లు చేయాలన్నారు. గన్నిబ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి కొ నుగోలు కేంద్రం దగ్గర ఎఇఈఓలు ఇచ్చే టోకెన్ల ప్రకారము రైతులు వారి ధాన్యం తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో లక్ష మెట్రిక్ ట న్నుల వరి కొనుగోలు చేయడం జరుగుతుందని, మద్దతు ధర ఎ గ్రేడ్ క్వింటాలు ధర రూ.2320లు, సన్నరకానికి అదనంగా క్వింటాలుకు రూ.500లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. సాధారణరకం రూ.2300 ప్రతి క్వింటాలుకు ఉంటుందని తెలిపారు. టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు వారి ఆధార్‌కార్డును నమోదు చేయాలన్నారు. చెక్‌పోస్టుల దగ్గర రెవి న్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఈసమావేశంలో డిఎస్ఓ మోహన్‌బాబు, డిఎం సివిల్‌సప్లై వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఆర్‌టిఏ వెంకట్‌రెడ్డి, అసిస్టెంట్‌మేనేజర్ మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

**జిల్లెడుచౌదరిగూడ, మార్చి 26, ప్రభాతవార్త:**

ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో వ్యక్తి మృతిచెందిన సంఘటన జిల్లెడుచౌదరిగూడమండలంలోని చెన్నారెడ్డిగూడ దగ్గర చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జకారం ఇటుకబట్టీ నుంచి ఎల్కగూడకు ఇటుకల లోడ్‌తో ఉన్న ట్రాక్టర్ చెన్నారెడ్డిగూడ స్కూల్‌దగ్గర బోల్తాపడింది. ట్రాలీలోకూర్చుని ఉన్న వ్యక్తి సంతను పోరియ(40) కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునిభార్య దేవకీ ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## ఓఆర్ఆర్ మీదుగా బైపాస్ బస్సుల కొరత

-అవస్థలకు గురౌతున్న ప్రయాణికులు
-గంట గమ్యానికి...రెండున్నర గంటల ప్రయాణం
-మొక్కుబడిగా నగర శివారులకు బస్సుల రాకపోకలు
-తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



రద్దీతో బయలుదేరుతున్న ఆర్టీసీ బస్సు

**ఆమనగల్లు, మార్చి 26, ప్రభాతవార్త:**

ఓఆర్ఆర్ మీదుగా నగరశివారులకు ప్రయాణాలు నరకయాతనను తలపిస్తున్నాయి. బస్సుల కొరత మూలంగా గంటగమ్యస్థానానికి గంటలప్రయాణం చేయవలసి వస్తుంది. ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నా అవసరాలకు తగ్గ బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్వకుర్తిడిపో నుండి హైదరాబాద్ నగర శివారులకు ఓఆర్ఆర్ మీదుగా బస్సుల సంఖ్యను పెంచాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సు సర్వీసులు లేకపోవడంతో నగరానికి చేరుకోవడానికి ప్రయాణికులు విలువైన సమయాన్ని కోల్పోవలసి వస్తుంది. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల ప్రజలు అధికసంఖ్యలో నగరశివారు ప్రాంతాలైన ఔటర్ రింగురోడ్డు పరిసర ప్రాంతాలలో అధికంగానివసిస్తున్నారు. మన్నెగూడ, రాగన్నగూడ, తుర్కయాంజాల్, గుర్రంగూడ, బిఎన్‌రెడ్డి, హస్తినాపురంతోపాటు ఇటుమంగళపల్లి, శేరిగూడప్రాంతాలకు ప్రయాణికుల రాకపోకలు విపరీతంగా పెరిగిపోయాయి. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మీపథకంతో ప్రయాణాలు మరింత పెరిగిపోయాయి. దీంతో అన్నిరూట్లు రద్దీగా దర్శనం ఇస్తున్నాయి. ప్రస్తుతం ఈప్రాంతాలకు చేరుకోవడానికి ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే బస్సులు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నుండి కల్వకుర్తి వైపు 7గంటలకు, 9గంటలకు, 10గంటలకు తిరిగి సాయంత్రం కల్వకుర్తి నుండి బిన్‌రెడ్డి వైపు మధ్యాహ్నం 3:30, 4:30, సాయంత్రం 5:30గంటలకు కల్వకుర్తిడిపో నుండి బస్సులు అందుబాటులోఉన్నాయి. ఈబస్సు సర్వీసులుతుక్కుగూడ ఓఆర్ఆర్ మీదుగా వయా మన్నెగూడ, తుర్కయంజాల్, బిఎన్‌రెడ్డి, హస్తినాపురం, రింగురోడ్, కర్మన్‌ఘాట్, చంపాపేట్ మీదుగా సంతోష్‌నగర్‌కు బస్సులు చేరుకుంటున్నాయి. ఈబస్సు సర్వీసులకు విపరీతమైన ప్రయాణికులతాకిడి పెరిగిపోయింది. దీంతో మరిన్నిబస్సు సర్వీసులను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తున్నారు. సంతోష్‌నగర్ మీదుగా నగరశివారులకు ప్రయాణసమయంవృథా అవుతుందని అసహనంవ్యక్తంచేస్తున్నారు. పెరిగిన నగర శివారుల రాకపోకల దృష్ట్యా ఔటర్ మీదుగా మరిన్ని బస్సు సర్వీసులను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే నగరశివారులనుండి కల్వకుర్తి నియోజకవర్గంలోని మండలాలకు చేరుకోవాలంటే ఉదయం మూడుబస్సు సర్వీసులు మాత్రమే ఉన్నాయి. అవి కూడా 10గంటల లోపు ఉన్నాయి. ఇవి తప్పితే కల్వకుర్తి ప్రాంతాలకు రావడానికి సంతోష్ నగర్‌మీదుగా చుట్టూప్రయాణం సాగించవలసిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంట వ్యవధిలో చేరుకోవలసిన గమ్యస్థానం సంతోష్‌నగర్ మీదుగా సాగి దాదాపు రెండుగంటలపాటు ప్రయాణించవలసి వస్తుంది. అలాగే కెపాసిటీమించి ప్రయాణికులను ఎక్కించుకుంటుండడంతో ఆర్టీసీప్రయాణం అవస్థలప్రయాణంగా మారిపోయిందని మరికొందరు చమత్కరిస్తున్నారు. ప్రస్తుతం నగరశివారుల ప్రయాణం రద్దీతో ప్రయాణం మరింత జఠిలంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పహాడిషరీఫ్, చాంద్రాయణగుట్ట, మిధాని స్టాపులతో పాటు మరికొన్నింటిని తుక్కుగూడ, ఔటర్‌రింగ్ రోడ్డుమీదుగా నగరానికి చేరుకోవాలి. ఇంతే కాకుండా బాలాపూర్, మందమల్లమ్మ ప్రాంతాల కలుపుకుంటూ సంతోష్‌నగర్‌చేరుకునేలా సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. నగరానికి చేరుకునేందుకు ఈ మూడురూట్లలో (చాంద్రాయణగుట్ట, బాలాపూర్, ఔటర్‌రింగురోడ్డు) నిరంతరం బస్సు సర్వీసులు అందుబాటులో ఉండాలని అప్పుడే ప్రయాణాలు సులభతరమవుతాయని ప్రయాణికులు తమ అభిప్రాయాలను తెలుపుతున్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- ఎంజిఐటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి**



ఎంజిఐటి కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి.

**నార్సింగి, మార్చి 26 ప్రభాతవార్త :** ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంజిఐటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గండిపేటలోని ఎంజిఐటి కళాశాలలో ఆలివ్ ఆసుపత్రి వైద్య బృందం ఉచిత గుండె వ్యాధి పరీక్షలను నిర్వహించారు. 150.మంది కళాశాల సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఒత్తిడి కారణంగా అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ఒత్తిడిని జయించి ప్రశాంతతను పొందాలంటే ప్రతీ రోజు ఓ గంట సమయం పాటు నడక, సూర్య నమస్కారాలు, ఆసనాలు, యోగ, ప్రాణాయామం, ధ్యానం వంటివి చేయాలన్నారు. బయటి ఆహారాన్ని పూర్తిగా మానేసి, ఇంట్లో తయారు చేసిన తాజా ఆహార పదార్థాలను తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వలన 90.శాతం రోగాలకు దూరం అవుతామన్నారు. సీజనల్ పళ్లు తినడం వలన అంటు వ్యాధులన్నింటికి దూరం అవుతామన్నారు. ఏడాదికి ఒకమారు మొత్తం బాడీ చెకప్ చేయించుకొని, వైద్యుల సలహాల మేరకు అవసరమైన మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలివ్ ఆసుపత్రి టుడిఇకో డాక్టర్ స్వప్న, డాక్టర్ షివ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక చట్టం ద్వారానే న్యాయవాదులకు రక్షణ

**-బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్టు అధ్యక్షుడు రఘురామ్‌రెడ్డి**

**చిక్కడపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:** న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలకు అరకట్టాలంటే న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం రావాల్సిన అవసరం ఉందని, ఆ చట్టం ద్వారానే న్యాయవాదులకు రక్షణ ఉంటుందని బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్టు అధ్యక్షుడు కె.రఘురామ్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ ఆధ్వర్యంలో దారుణ హత్యకు గురైన న్యాయవాది ఇజ్రా యిల్ హత్యను నిరసిస్తూ కోర్టు విధులను బహిష్కరించారు. రంగారెడ్డి బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా కోర్టు జీవితకాల సభ్యుడు అయిన ఇజ్రాయిల్ హత్యను ఖండించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కె.రఘురామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మధుసూదన్ మాట్లాడుతూ పట్టపగలు ఒక న్యాయ వారిని రోడ్డుపై హత్య చేయటం అత్యంత హేయమైన చర్య అన్నారు. హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగ తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాత్రను తీసుకు రావాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అసోసియేషన్ ఉపా ధ్యక్షులు వి.తిరుపతిరెడ్డి, వై.రంజిత్‌రెడ్డి, ఎం.కిరణ్‌కుమార్ యాదవ్, కార్యవర్గసభ్యుడు రమేశ్,న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు



ఆంజనేయస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో బుధవారం హుండీ లెక్కింపు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్, కార్యనిర్వాహణ అధికారి మాచర్ల దేవనాథం నిర్వహణలో జరిగిన ఈ లెక్కింపులో రూ.1,75,462 దేవాలయానికి ఆదాయం వచ్చింది. దేవదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బి.సురేఖ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మురికి గణేష్ , దేవాలయాల అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి : నర్సింహ్మ




సమావేశంలో మాట్లాడుతున్న ఎం.నర్సింహ్మా

**సైఫాబాద్, మార్చి 26 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న 17 వేల మంది కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని ఎల్ అండ్ టి కంపెని యాజమాన్యాన్ని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మ డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా కార్మికులు పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం చెల్లించకపోవడం దారుణమన్నారు. బుధవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన రాష్ట్ర మిషన్ భగీరథ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ఎం.నర్సింహ్మ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాల జివోను అమలు చేయకుండా యాజమాన్యం వారి శ్రమశక్తిని దోపిడీ చేయడం దారుణమన్నారు. జివో నెంబరు 60 ప్రకారం కార్మికులకు కనీసవేతనాలు చెల్లించాలని, అలాగే పండగలకు సెలవులు, వారంతపు సెలవులు, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, గ్రాడ్యూటి వంటి చట్టాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ఎం.రఘు, సి.శేఖర్, టి.సత్యనారాయణ, పి.శ్రీనివాస్, ఎం.ప్రభాకర్‌రెడ్డి, ఎం.డి.జానీ, ఎస్.రాంప్రసాద్, పాషా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వారిని పరామర్శించిన కార్పొరేటర్



**యూసుఫ్‌గూడ, మార్చి 26, ప్రభాతవార్త :** ఇటీవల అల్లాపూర్ డివిజన్ రామారావునగర్ నుంచి కాశీకివెళి తిరిగి వస్తుండగా బస్సు బోల్తాపడి 11మందికి గాయాలయ్యాయి. దీనితో వారు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి రాగా వారిని బుధవారం డివిజన్ కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ పరామర్శించారు. వారికి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకు న్నారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గం బీసిసెల్ అధ్యక్షులు నాగుల సత్యం, మాజీ కౌన్సలర్ సిహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతిపై సిబిఐచే విచారణ జరిపించాలి




సమావేశంలో మాట్లాడుతున్న పాస్టర్ భాస్కర్. చిత్రంలో డినీ్న, సింగం, కెనడి తదితరులు

**సైఫాబాద్, మార్చి 26 ప్రభాతవార్త:** పాస్టర్, ఒక టివి ఛానల్ యాంకర్ పగడాల ప్రవీణ్‌కుమార్ మృతిపై తెలుగు రాష్ట్రాలలోని క్రైస్తవులకు పలు అనుమానాలు ఉన్నందున రెండు ప్రభుత్వాలు వెంటనే సిబిఐ, హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని పలు క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశాయి. త్వరలో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర హోం శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని సంఘాలు తెలిపాయి. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైస్తవ సంఘాల నాయకులు, పాస్టర్లు, బిషప్‌లు ముల్కల భాస్కర్, డినీ్న, సింగం, శ్రీకాంత్‌క్రిస్, సుధీర్‌కుమార్, కెనడి, అశోక్, రవీందర్, విలియం తదితరులు మాట్లాడుతూ పగడాల ప్రవీణ్‌కుమార్ క్రైస్తవులకు అత్యంత ఆప్తుడని, ఆయన మృతిని క్రైస్తవులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని, ముఖ్యంగా హిందూ మతోన్మాదుల నుంచి చంపుతామని బెదిరింపులు కూడా వచ్చాయని, ఈ విషయాన్ని ఆరు నెలల క్రితమే ఆయన ఏపిలో ఫిర్యాదు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ప్రవీణ్‌కుమార్ పోస్ట్‌మార్టం రిపోర్ట్‌ను న్యాయబద్ధంగా చేయాలని, రిపోర్ట్‌ను జాప్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలన్నారు. ఆయన మరణం కక్షపూరితంగా జరిగిందేనని తమకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. సోషల్ మీడియాలో మతాలపై డిబెట్లు పెట్టి కించపరచడం నేడు మామూలైపోయిందని వారు విమర్శించారు. ఇలాంటి దుశ్చర్యలను సోషల్ మీడియా చానల్స్ మానుకోవాలని కోరారు.

## ఇఫ్తార్ విందులో మాజీ మంత్రులు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రులు పద్మారావుగౌడ్, మహమూద్ అలీ, తలసాని.

**బేగంపేట మార్చి 26,ప్రభాతవార్త**

సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ నల్లగుట్టలో బుధవారం సాయంత్రం రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్. పద్మారావుగౌడ్, మహమూద్ అలీ, మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణ్‌గౌడ్, అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మహేష్‌యాదవ్, అరుణ్ భట్, కిరణ్ గౌడ్, గణేష్, రహమాన్, అబ్దుల్లా ,సోహెల్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్‌రెడ్డినగర్‌లో పర్యటించిన కార్పొరేటర్



బాబుల్‌రెడ్డి నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 26 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌లో బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించారు.బాబుల్‌రెడ్డి నగర్‌లో అసంపూర్ణ పనులు వల్ల డ్రైనేజీ నిండి పోయి పొంగి పొర్లుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చే యాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ హరీష్,లోక్‌నాథ్,రమేష్‌రెడ్డి,సెంట్రింగ్ శంకర్ మధుసూధన్,రావుల భాస్కర్,ఎన్ని శంకర్‌రెడ్డి,తలారి చిన్న,రెడ్డి రమణ గుప్తా,అనిల్ రెడ్డి,కురుమూర్తి మురళీ,గోపాల్ నాయక్,చెన్నమ్మ,మల్లేష్,లింగం బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్‌విందులు సోదరభావాన్ని పెంపొందిస్తాయి



అల్లాపూర్‌లో జరిగిన ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు.

**యూసుఫ్‌గూడ, మార్చి 26, ప్రభాతవార్త :**

ఇఫ్తార్ విందులు మత సామరస్యంతో పాటు సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. బుధవారం అల్లాపూర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్‌డి రహీమ్, ఎమ్ఐఎమ్ సీనియర్ నాయకులు ఎమ్‌డి మహ్మద్, సయ్యద్ జుబేర్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కృష్ణారావు, నియోజక వర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు వారిని శాలువలతో సన్మానించారు. రంజాన్ మాసంలో కఠోర దీక్షలతో ఉపవాసం ఉంటూ భక్తిని పెంపొందిస్తారని అన్నారు. రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ఈ ప్రాంతంలో కులమతాలకు అతీతంగా హిందు ముస్లింలు సోదరభావంతో ఇఫ్తార్ విందులో పాల్గొనడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిల య్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, మాదవ చారి,చోటా షరీఫ్, జ్ఞానేశ్వర్, సయ్యద్ రియాజ్, కృష్ణారా వు, లక్ష్మణ్, కాశీనాథ చారి, జితేందర్, నర్సింహ, హైమ ద్, పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రజల గోస పట్టించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** అమలుకాని హామీలతో, అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గోస పట్టించుకోవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా హితవు పలికారు. బుధవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తారీఖు జీతాలు అందించలేక, అప్పుల కోసం వెంపర్లాడుతున్న ప్రభుత్వం మరో కొత్త పథకాన్ని ప్రారంభించి, యువతను ఆదుకుంటామని చెప్పటం రాజకీయ బూటకమని విమర్శించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఫ్రీబస్సు అని బస్సుల సంఖ్య తగ్గించారు, కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని, మోసంచేశారని, రెండు లక్షల రైతు ఋణమాఫీ అడ్డగోలు వ్యవహారంగా మారిందని, ఇప్పటి వరకు ఏ పథకం కూడా మాకు చేరలేదంటూ ప్రజలు గొగ్గోలు పెడుతూ ఉంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల గోడు పట్టించుకుని చిత్త శుద్ధితో పరిపాలన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్‌కుమార్, భానుప్రకాష్ పాల్గొన్నారు.

## క్రీడల ప్రాముఖ్యతను పెంచేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తా : పొన్న కృష్ణ



మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా నియామక పత్రంను అందుకుంటున్న పొన్నకృష్ణ దృశ్యం

**నార్సింగి, మార్చి 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో క్రీడల ప్రాముఖ్యతను పెంచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు పొన్న కృష్ణ పేర్కొన్నారు. బుధవారం పొన్న కృష్ణకు ఉపాధ్యక్షుడిగా నియమించిన పత్రంను మాస్టర్ గేమ్స్ ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ డాక్టర్ కె.రామరెడ్డి, అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రామారావ్‌లు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా పొన్న లక్ష్మణ్ మాట్లాడుతూ గత 30.ఏళ్లుగా క్రీడలపై మంచి పట్టు, అనుభవం ఉండడం వలన తనకు ఈ బాధ్యతను అప్పగించారని వివరించారు. నాపై ఉంచిన నమ్మకంను మరింత పెంచుకునేందుకు గ్రామాలలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు, యువతను ఎంపిక చేసుకొని నిష్ణాతులతో శిక్షణ ఇప్పించి ఉత్తమ ప్రతిభను కనబర్చే క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ పదవి నా బాధ్యతను మరింత పెంచిందని, ఇష్టమైన రంగంలో పని చేసే అవకాశం లభిస్తే అనంతమైన ఆనందం ఉంటుందన్నారు. నన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేసిన ప్రతినిధుల బృందంకు ప్రత్యేక ధన్యావాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న గండిపేట మండలం లోని పలువురు రాజకీయ నాయకులు పొన్న కృష్ణకు అభినందనలు తెలిపారు.

## మహా నగర సంకీర్తన



అన్నమయ్య ఆరాధన సందర్భంగా మహా నగర సంకీర్తనలో పాల్గొన్న డాక్టర్ శోభారాజు తదితరులు

**చిక్కడపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:**

భక్తి సంగీతం ద్వారా భావ కాలుష్య నివారణ అనే దృక్పథంతో పద్మశ్రీ డా. శోభారాజు "అన్నమాచార్య భావనా వాహిని" ఆధ్వర్యంలో 522వ అన్నమాచార్య ఆరాధన సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ శోభారాజు, శిష్య బృందం బుధవారం మహానగర సంకీర్తన గాన కార్యక్రమం జరిగింది. చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నుండి ట్యాంక్ బండ్ వద్ద నున్న అన్నమాచార్య విగ్రహం వరకు సాగిన ఈ నగర సంకీర్తన సందర్భంగా శ్రీవేంకటేశ్వర స్వామి వేషధారణతో సాందీప్, అన్నమయ్య వేషధారణలో అభిరామ్, శ్రీవేంకటేశ్వర స్వామి, అన్నమయ్య చిత్రపటాలతో, నాద స్వరంతో, వేద పండితుల సహకారంతో సుమారు ఒక గంట పాటు సాగింది. ఈ కార్యక్రమంలో పండిట్ కాశీనాథ్ మిశ్రా మాట్లాడుతూ మాధవ నామమే శరణం అని అన్నారు. కల్కి అవతారం విశేషాలు తెలియజేస్తూ హరి నామము విశిష్టతను వివరించారు, రానున్న వైపరీత్యాలకు, కలి మలానికి విరుగుడు మందు కేవలం మాధవ నామమే అని తెలిపారు. రామ యోగి జీ కూడా పాల్గొని ప్రసంగించారు. చివరిగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి, అన్నమయ్యకు హారతి అందించి పసందైన అల్పాహార ప్రసాద వితరణ జరిగింది.

## పృథ్వీశ్వర్ ఆల్ రౌండర్ ప్రతిభ

**-104 రన్స్, 3వికెట్లతో సత్తా చాటిన పాంథర్స్ ఆటగాడు**



గెలుపొందిన విజేత జట్టు

**హైదరాబాద్,మార్చి 26,ప్రభాతవార్త:**

తెలంగాణ డిసిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) వన్డే ట్రోఫీలో పాంథర్స్ బ్యాటర్ ఆర్.పృథ్వీశ్వర్ ఆల్‌రౌండర్ ప్రదర్శనతో అదరగొట్టాడు. తొలుత బ్యాట్‌తో 76 బంతుల్లో 104 పరుగులు చేసి శతకం సాధించిన పృథ్వీ తర్వాత మూడు వికెట్లు (3/30) తీసి సత్తా చాటాడు. బుధవారం తెలంగాణ రూరల్ రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాంథర్స్ మొదటి బ్యాటింగ్ చేసింది. సెంచరీ హీరో పృథ్వీశ్వర్‌తో పాటు అభినవ్ (65), మణీశ్వర్ (58) అర్ధ శతకాలతో రాణించారు. మొత్తంగా పాంథర్స్ 45.1 ఓవర్లలో 296కు ఆలౌటైంది. ఛేదనలో రైజర్స్ జట్టు 36.5 ఓవర్లలో 172కు ఆలౌటై ఓటమి పాలైంది. పాంథర్స్ బౌలర్లలో స్టీఫెన 4, పృథ్వీ 3 వికట్లు పడగొట్టారు. మరో మ్యాచ్‌లో వారియర్స్ జట్టుపై అమెరికా టీమ్ 6 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన వారియర్స్ 36.1 ఓవర్లలో 105కు ఆలౌటైంది. అమెరికా జట్టు 16 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసి విజయం సాధించింది. టీడీసీఏ వ్యవస్థాపక చైర్మన అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ఈ రెండు మ్యాచల్లో బాగా ఆడిన క్రికెటర్లను అభినందించారు.

## ఎర్రకుంట అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల చేయూత మరువలేనిది : సురేష్‌గౌడ్



బండ్లగూడ కార్పోరేషన్‌లోని 18.వ,డివిజన్‌లో ఉన్న ఎర్రకుంటలో మొక్కలు నాటుతున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, నాయకుల దృశ్యం.

**నార్సింగి, మార్చి 26 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ 18.వ,డివిజన్ పరిధిలో ఉన్న ఎర్రకుంట అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న చేయూత మరువలేనిదని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోకరి సురేష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం సేల్స్‌ఫోర్స్, గ్రీన్‌యాత్ర, బయోడైవర్సిటీ పార్కు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల బృందం ఎర్రకుంటలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ డిఇఇ యాదయ్య, స్థానిక నాయకుడు సురేష్‌గౌడ్‌లు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రకుంటలోకి సాఫీగా వరద నీరు వచ్చే ఏర్పాట్లు చేయడం, అహ్లాదాన్ని పంచే అందమైన మొక్కలు నాటడం వంటి పనులు చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కుంట చుట్టూ ఫెన్సింగ్ వేసి కబ్జాకు అడ్డుకట్ట వేయడంతో పాటు, పాదచారులు వాకింగ్ చేసేందుకు వీలుగా వాకింగ్‌ట్రాక్‌ను, పచ్చిక బయళ్లను, రకరకాల పూల మొక్కలను పెంచుతామని ప్రకటించడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదచారులు ఈ కుంట వద్దకు వచ్చి వాకింగ్, యోగ, ఆసనాలు, ప్రాణాయామం చేసుకునేందుకు అనుకూలంగా తయారు చేయనుండడం సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛంద సంస్థలకు మావంతు సహకారం అందించి, ఎర్రకుంట అభివృద్ధిలో భాగస్వాములం అవుతామని సురేష్‌గౌడ్ స్పష్టం చేశారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకునేందుకు పోలీసుల సహకారం



సీతారాంబాగ్ ప్రాంతాన్ని ఉత్సవ సమితి ప్రతినిధులతో పరిశీలించిన డిసిపి చంద్రమోహన్

**గోషామహల్,మార్చి 26ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకునేందుకుగాను పోలీసులుఎల్లప్పుడు సహకరించడం జరుగుతుందని అందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సౌత్,వెస్ట్ జోన్ డిసిపిచంద్రమోహన్ అన్నారు.ఈమేరకు బుధవారం సాయంత్రం ఆరుగంటలకు భాగ్యనగర్ శ్రీరామ ఉత్సవ సమితి ప్రతినిధులు డాక్టర్ భగవంత్ రావు,గోవింద్‌రాఠి,మెట్టు వైకుంఠం,శ్రీరామ్‌వ్యాస్, బిజెపి నాయకులు కృష్ణ,గోషామహల్‌ట్రాఫిక్,లా అండ్‌అర్డర్ ఎసిపిలు ధనలక్ష్మి, వెంకట్‌రెడ్డి,సిఐ మహేష్‌లతో కలిసి సీతారాంబాగ్ ఆలయ ప్రాంతాన్నిపరిశీలించారు.ఏప్రిల్ 6వ తేదిన జరిగే శ్రీరామ శోభయాత్రకు సీతారాంబాగ్ ఆలయం ప్రాంతం నుంచి మొదలుకుని యాత్ర ముగింపు వరకు ప్రత్యేక ఏర్పాట్లు,అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. లా అండ్ అర్డర్, జలమండలి, ట్రాన్స్‌కో, ఆర్‌అండ్‌బి ,అగ్నిమాపక విభాగం అధికారులతో కలిసి సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లుచేయడం జరుగుతుందన్నారు.అంతే కాకుండా ఉత్సవ సమితి ప్రతినిధులు కూడా సకాలంలో శోభయాత్రను ప్రారంభించేందుకుగాను తగిన ఏర్పాట్లు చేయాలని డిసిపి చంద్రమోహన్ సూచించారు.అందుకు ఉత్సవ సమితిప్రతినిధులు కూడా శోభయాత్రను ప్రారంభిస్తామన్నారు.సీతారాంబాగ్ ప్రాంతంలో అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు.డిసిపి చంద్రమోహన్ జోనల్ కమీషనర్‌తో చర్చించి సీతారాంబాగ్ ఆలయ పరిసర ప్రాంతంలో అభివృద్ధి పనులను చేయించడం జరుగుతుందన్నారు.ఏప్రిల్ 3వ తేదిన నగర పోలీసు కమీషనర్ సి.వి.ఆనంద్ సీతారాంబాగ్‌లో ప్రత్యేక సమావేశం ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి గోషామహల్ అధ్యక్షులు సోమ్‌రాజ్ సింగ్,ఎస్ఐలు బానుప్రకాష్,సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్క్యులర్‌పై గవర్నర్‌ను కలిసేందుకు యత్నించిన పలువురు అరెస్టు



గవర్నర్‌కు వినతి పత్రం అందజేసేందుకు యత్నిస్తున్న విద్యార్థి సంఘం నేతను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

**తార్నాక, మార్చి 26 ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవానికి హాజరయ్యేందుకు ఓయూకు వచ్చిన గవర్నర్‌ను కలిసి వర్సిటీలోని సమస్యలపై వినతిపత్రం అందజేసేందుకు బీఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని లాలాగూడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్సిటీలో ఎలాంటి ఆందోళనలు నిర్వహించకుండా అప్రజాస్వామికంగా అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల హాస్టల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని, దానిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీనిపై అర్ధరాత్రి విద్యార్థినిలు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశా రు. క్యాంపస్ లోని అన్ని హాస్టల్లో మెస్ లలో నాణ్యత లోపించిందని, నాణ్యతతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు.యూనివర్సిటీలో విద్యార్థులు ఇన్ని సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. వర్సిటీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బీఆర్ఎస్ నేతలు డాక్టర్ సత్య, గౌతమ్ ప్రసాద్, అస్మా ఉన్నారు.

## రజక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలి

**-రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు గంపల శ్రీనివాస్**

**హైదరాబాద్, మార్చి 26,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం రజక కులస్థులకు రజక ఫెడరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు గంపల శ్రీనివాస్ కోరారు. జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రజకులను విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక నిరంతర సేవకులు రజకులు అని, అటువంటి రజకులు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచామన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం పాటుపడుతున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా తమ కులస్తులకు మా జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్లు కేటాయించాలన్నారు.లేని పక్షంలో ఏప్రిల్ నెల చివరి వారంలో వేలాది మంది రజకులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈసమావేశంలో సంఘం నేతలు వెంకన్న, పోశం, శ్రీకాంత్, శివ, శేఖర్, సంపత్ పాల్గొన్నారు.

## పశువైద్యశాఖ ఆధ్వర్యంలో వర్క్ షాప్




**అత్తాపూర్ మార్చి26, ప్రభాతవార్త :**

పశువైద్య విస్తరణ విభాగం, పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో పాడిపశువుల రంగంలో ఐసిఆర్ మరియు పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం వారు రూపొందించిన వివిధ ఆవిష్కరణలపై బుధవారం ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో పాడి పశువుల పెంపకంలో క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, వాటిని అధిగమించడానికి ఐసిఆర్ మరియు పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం వారు రూపొందించిన వివిధ ఆవిష్కరణలపై కులంకుశంగా చర్చించి వాటిని రైతులకు ఏ విధంగా చేరవేర్చాలో రోడ్ మ్యాప్ ప్రిపేర్ చేశారు. ఇంటర్నెట్ ను ఉపయోగించి పశుసంపద గురించి కావలసిన సమాచారాన్ని రైతులకు చేరవేర్చడానికి రూపొందించిన వివిధ మోడ్యుల్స్ ని గురించి కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రర్ డాక్టర్ శరత్ చంద్ర గారు, డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ డాక్టర్ ఉదయ్ కుమార్ గారు, పరిశోధక సంచాలకులు డాక్టర్ సిహెచ్ హరికృష్ణ గారు, విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్ గారు, పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి గారు, ఈ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ గారు మరియు వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణ దానంతో సమానం

**హైదరాబాద్ మార్చి26,ప్రభాతవార్త :**

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంధ్యకు రక్త అవసరం తెలియడంతో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి క్షణం ఆల స్యం చెయ్యకుండా హుటాహుటిన నిమ్స్ ఆసుపత్రికి చేరుకొని రక్తదానం చేశారు. దీనివల్ల ఆ మహిళకు ప్రాణాపాయ స్థితి త ప్పింది.అత్యవసర పరిస్థితిలో స్వచ్ఛందం గా ముందుకు వచ్చి రక్త దానం చెయ్య డం సూర్తి దాయకము నిమ్స్ డాక్టర్ రఫత్ డాక్టర్ రవి శేఖర్ రెడ్డి కి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. డాక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రక్త దానం ప్రాణదానం తో సమానం అని రక్తం దొర క్క చాలా మంది మరణిస్తున్నారని అత్యవ సర ప్రాణాపాయ స్థితిలో వున్నప్పుడు రక్తం దానం చేస్తే ఒకరి ప్రాణాన్ని కాపా డిన వారవుతారని.. ఇది ప్రతి ఒక్కరు బా ధ్యతగా స్వీకరించాలని అన్నారు.

## అక్రమణకు గురైన వక్ఫ్ బోర్డు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



**సైఫాబాద్, మార్చి 26 ప్రభాతవార్త:** ఒక ఎమ్మెల్సీ తండ్రి కబ్జా చేసిన భూమిని హైకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వక్ఫ్, ఎఫ్‌టిఎల్‌కు అప్పగించాలని అబ్బాసీ లా ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం ప్రతినిధి, హైకోర్టు న్యాయవాది ఖవి అబ్బాసీ మాట్లాడుతూ 1996లో రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్ వద్ద వక్ఫ్ బోర్డుకు సంబంధించిన 3 ఎకరాల భూమిని, ఎఫ్‌టిఎల్‌కు సంబంధించిన 3 ఎకరాల పది గుంటల భూమిని ఆ ఎమ్మెల్సీ తండ్రి కబ్జా చేశారని ఆరోపించారు. ఆ భూముల కబ్జాపై 2022లో తాము హైకోర్టును ఆశ్రయించామని, దీనిపై జిహెచ్ఎంసి, రెవిన్యూ, ఇరిగేషన్, వక్ఫ్‌బోర్డు విచారణ జరిపి ఈ భూములు కబ్జాకు గురైనట్లు తెల్చాయని తెలిపారు. దీనిపై నెల 25న రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, ప్రభుత్వం వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని పేర్కొందని ఆయన తెలిపారు. ఆ భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను వెంటనే హైడ్రా తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు రిజ్వాన్ ఆఫ్మీ, జునేద్ బాసిక్, ఇంక్విలాల్ పార్టీ నాయకుడు సమీల్లా అజాద్ పాల్గొన్నారు.

## ఎంపి శైలజకు ఆహ్వాన పత్రిక అందజేత

**కంటోన్మెంట్, మార్చి26 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నార్త్‌లాలాగూడ రైల్వే క్వార్టర్స్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరహన్‌మాన్ ఆలయంలో జరిగే హన్‌మాన్ జయంతి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ హర్యా నా ఎంపీ,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కుమారి శైలజకు టీపిసీసీ ఓబిసి ప్రధాన కార్యదర్శి ఎం. మోహన్ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో ఆమెను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్.సుందర్ రాజన్, వెంకటేశ్ యాదవ్ పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR**

**I.A.NO. 171 OF 2025 IN O.S.NO.1684 OF 2022**

BETWEEN

C. MALATHI And others ...PETITIONERS/PLAINTIFFS

AND

K. LAXMINARAYANA And others ...RESPONDENTS/DEFENDANTS

**TO WHOMSOEVER IT MAY CONCERN.**

The Petitioners/Plaintiffs had filed the above suit for Partition and Separate Possession in respect of Suit Schedule Properties mentioned therein. In the above suit, the Petitioners had filed the above I.A. seeking to appoint an Advocate Commissioner to effect Partition of the Suit Schedule Properties and handover the possession of respective shares to the Petitioners as per the terms of Preliminary Decree, Dated 05.01.2023 for the purpose of passing Final Decree in respect of Agriculture Land in Sy.Nos.187/2, 187/3, 187/4, 187/5, 187/6, 187/7, admeasuring Ac.12.31 Gts out of Ac.34.20 Gts (excluding the Sy.Nos.187/2A1A/1, 187/2A1A/2, 187/2A1A/1/1/1, 187/2A1A/1/1/2, 187/3A1/1 and 187/3A1/1/2 as per the compromise decree Dated 05.01.2023), situated at Jukal Village, Shamshabad Mandal, Ranga Reddy District and bounded on North: Part of Land in Sy.No.187 South: Land in Sy.No.186, East: Allikol Thanda Road, West: Part of Land in Sy.No.187. The Hon'ble Court was pleased to order for publication of this notice for any objections, from any person (s) by appearance in the above I.A. and the matter is posted to **08-04-2025 at 10.30 a.m.**

(BY ORDER OF THE COURT)

**K. AMARNATH REDDY**
**Advocate**
Flat No.502, Uma Nivas, Plot Nos. 1 & 2, Indraprastha Colony, Rock Town, L.B.Nagar, Hyderabad.


మాట్లాడుతున్న ఎస్ఐ అభిలాష్

## విద్యార్థులను ఉన్నతంగా నిలిపేది చదువు ఒక్కటే

**కోహెడ, మార్చి 26,ప్రభాతవార్త :** విద్యార్థులను ఉన్నతంగా నిలిపేది చదువు ఒక్కటేనని ఎస్ఐ అభిలాష్ అన్నారు. మండల పరిధిలోని వింజ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, నిర్మూలన,మానవ అక్రమ రవాణా నిర్మూళన, గుడ్ టచ్,బాడ్ టచ్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలిసి తెలియని వయస్సులో ప్రేమ పెళ్లి అంటూ మోసపోవద్దన్నారు. విద్యార్థులు లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకొని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. సెల్‌ఫోన్స్ అవసరం మేరకే వినియోగించాలన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. మహిళలు, యువతలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నంబరు 87112667434కు కాల్ చేయాల న్నారు. మహిళలకు రక్షణగా షీటీమ్ అండగా ఉంటుందన్నారు. ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కృష్ణారెడ్డి, హుస్నాబాద్ షీటీం బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు

**కోహెడ, మార్చి 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మసీద్‌లో ప్రాంగణంలో బుధవారం గవ్వ కమలమ్మ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామ రస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అనంతరం వంశీధర్‌రెడ్డిని ముస్లింలు శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో సయ్యద్ షరీఫ్, మహమ్మద్ షంషీర్, సయ్యద్‌జాంగిర్, చాంద్‌పాషా, మహమ్మద్ తుఫాన్, మహమ్మద్ సద్దాం, సయ్యద్ అఖిల్, మహమ్మద్ జాకిర్, సుభాష్‌చంద్ర బోస్, జాలిగం శంకర్, వేల్పుల శంకర్, మంద మల్లేశం, పిడిశెట్టి రాజు, గోవిందు సురేష్, గోవిందు వెంకటేశం, ఎం.డి. ఓవైజ్ గుగ్గిల కార్తీక్, రాహుల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార లోపాన్ని అధిగమించాలి : సిడిపివో


ఆట వస్తువులు పంపిణీ చేస్తున్న సిడిపిఓ

**సిద్దిపేట అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు పౌష్టిక ఆహార లోపాన్ని అధిగమించాలని సిడిపిఓ శారద సూచించారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లి అంగన్‌వాడీ 1,2 కేంద్రాలను బుధవారం సందర్శించి ఆట వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, స్వచ్ఛంద సంస్థ ద్వారా మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఆటవస్తువులను పంపిణీ చేశామ న్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అందిస్తునన పౌష్టికాహారాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. పిల్లలకు, బాలింతలకు, గర్భవతులకు మంచి ఆహారం అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్స్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో మంగోల్ గ్రామస్థులు


కోటి తలంబ్రాలు సేకరిస్తున్న దృశ్యం

**కొండపాక, మార్చి 26,ప్రభాతవార్త:** భద్రాచల సీతారాముల కళ్యాణానికి గజ్వేల్ ప్రాంతం నుంచి 250 కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది. గజ్వేల్‌ఓని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ, అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని మంగోల్ గ్రామంలో తలంబ్రాలను తీసుకొస్తున్న సంస్థ అధ్య క్షుడు రామకోటి రామరాజును భక్తులు భాజ భజంత్రిలతో భగవన్నామ స్మరణతో గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వచ్చి హనుమాన్ దేవాల యానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. రామనామ స్మరణ చేస్తూ గోటి తో వడ్లను ఒలిచి రామకోటి రామరాజుకు అందజేశారు. ఈసందర్భంగా రామకోటి రామరాజును ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొడకండ్ల పవన్‌కుమార్‌శర్మ, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**గజ్వేల్ టౌన్, మార్చి 26 (ప్రభాతవార):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లోని బస్టాప్‌వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పావన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్యవైశ్య సంఘం నేతలు చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గజ్వేల్–ప్రజ్ఞాపూర్ అధ్య క్షుడు జగ్గయ్యగారి శేఖర్, నాచారం ఆలయ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, భద్రయ్య, ఎర్రం శ్రీని వాస్, గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్, కైలాస ప్రశాంత్, కాశీనాథ్, ఉప్పల కృష్ణమూర్తి, రమేష్, భాస్కర్, మహేందర్, సిరిపురం సత్యనారాయణ, బుద్ద శంకరయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ పంచాంగం ఆవిష్కరణ

**గజ్వేల్, మార్చి 26 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ విశ్వకర్మ మను మయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటచారి ఆధ్వర్యంలో ఆర్అండ్ ఆర్ కాలనీలో ఉన్న బ్రహ్మంగారి గుట్ట దేవాలయం ప్రాంగణంలో గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ వాసవచారి చేతులమీదుగా వైశ్వకర్మణ పంచాంగంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల విఠలాచారి, ఉపా ధ్యక్షుడు గడియారం వెంకటేశంచారి, కోశాధికారి అరుణోజి లక్ష్మీనర్సింహ చారి, గడియారం నాగరాజుచారి, పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాసచారి, నాయకులు గడియారం స్వామిచారి, అరుణోజు శ్రీనివాస చారి, జనగాం నారాయణ తదితరులు పాల్గొన్నారు.


పంచాంగం ఆవిష్కరిస్తున్న డాక్టర్ వాసవాచారి, విశ్వకర్మ నాయకులు

# మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

**బెజ్జంకి, మార్చి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాగిల్లాపూర్, తోటపల్లి గ్రామంలో గల మోయతుమ్మెద వాగు ఇసుక అక్రమ రవాణాదారు లకు కల్పతురువులా మారి కాసుల పంట కురిపి స్తుందనడంలో అతిశయోక్తి లేదు. మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనుల పేరుతో ఇసుక రవాణాదారులు ఇసుకను రవాణా చేస్తూ అభివృద్ధి పనులకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయమై తహసీ ల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా తాము ఎవరికి అనుమతులు ఇవ్వలేదని కేవలం ప్రభుత్వ పనులకు మాత్రమే ఇసుకను తరలించేందుకు అనుమతులు న్నాయని తెలిపారు. కొంత మంది అక్రమ రవాణా దారులు మమ్మల్ని ఆపేవారు లేరనే రీతిలో పలు ప్రైవేటు నిర్మాణాల వద్ద ఇసుకను నిల్వ చేసి రాత్రి సమయాల్లో టిప్పర్, పికప్ వాహనాలతో పట్టణా లకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు.


సీజ్ చేయని ఇసుక నిల్వలు

**అరు డంపులు సరే..మిగతా నాలుగుమాటేమిటి..?**

మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో ఇళ్ల మధ్యలో ఇసుక డంపులను నిల్వ చేశారని సమా చార మేరకు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది సీజ్ చేసినట్లు తెలిపారు. కానీ ఇండ్ల మధ్యలో ఒకటి రెండు ట్రిప్పుల మేర ఉన్న ఇసుక నిల్వలను మాత్రమే సీజ్‌చేసి గ్రామ శివారు ల్లో పదుల సంఖ్యలో నిల్వ చేసిన ఇసుక డంపు లను వదిలేశారని మరి మిగతా ఇసుక డంపులను సీజ్ చేయకపోవడం వెనుక ఆంతర్యమేమటోనని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

**అధికారుల అండదండలతోనే ...**

మండలంలో పోలీసు,రెవెన్యూ అధికారుల అండ దండలతో ఇసుక మాఫియాదారులు రెచ్చిపోతున్నా రని రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణాదారులు పరిమితికి మించి ఇసుకను తోడేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఘాటుగా విన బడుతున్నాయి. ఇసుకను తరలించే సమయంలో అతివేగంగా రాంగ్ రూట్‌లో వెళ్తూ బాటసారులను, వాహన చోదకులను భయభ్రాంతులకు గురి చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోపోవడంతోనే ఇసుక మాఫియా రెచ్చిపో తున్నారని తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలి స్తుండడంతో వాగు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి వరి పంట ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.



గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి వద్ద అంబులెన్స్‌కు పూజ చేస్తున్న దృశ్యం

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపి రఘునందన్‌రావు

### -బిజెపి నాయకులు బారు అరవింద్

**గజ్వేల్ టౌన్, మార్చి 26 (ప్రభాతవార్త):** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ఇచ్చిన మాట ప్రకారం పుట్టినరోజు సందర్భంగా ఏడు నియోజకవర్గాలకు ఏడు అంబులెన్స్‌లు అందజేసినట్లు బిజెపి నాయ కులు బారు అరవింద్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి అందజేసిన అంబులెన్స్ వాహనానికి బిజెపి సీనియర్ నాయకులు జశ్వంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వాసుపత్రి సూపరిం టెండెంట్ మాట్లాడుతూ ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించే విషయం లో రఘునందన్‌రావు చేసినమేలు మర్చిపోమని గుర్తుచేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దు : ఆర్డీవో


మాట్లాడుతున్న మెదక్ ఆర్డివో రమాదేవి

**రామాయంపేట మున్సి పాలిటీ, మార్చి 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా లబ్ధిపొందేందుకు గాను ప్రజలు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, నేరుగా తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు. బుధవారం తహసీల్దార్ రజినికుమారి, సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న వారికి ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తుదారుల వివరాలు విచారణ చేపట్టి పెండింగ్‌లో ఉండకుండా చూడాలని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు మధ్యవర్తులను, దళాదారులు నమ్మి ప్రజలు మోసపోకుండా నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకొని కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న లబ్దిని పొందాలని తెలిపారు. అదేవిధంగా ధరణికి సంబంధించిన సమస్యలను ఏవైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. మరణ ధ్రువపత్రాల జారీలో ఎలాంటి జాప్యం చేయకుండా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వస్తున్నటువంటి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగానే మండల సిబ్బంది అధికారులు 24 గంటలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ బాధితుడికి అందజేత

**మర్కుక్, మార్చి 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన లింగాని భాను తన మొబైల్ ఫోన్‌ను బుధవారం అంగడికిష్టాపూర్‌లో పోగొట్టుకున్నాడు. మర్కుక్ పోలీస్‌స్టేషన్‌లో తన ఫోన్ పోయిందని దరఖాస్తు చేయగా పోలీసులు స్పందించి సుమారు నాలుగు గంటల వ్యవధిలోనే మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితునికి అప్పగించారు. దీంతో బాధితుడు భాను పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.


బాధితుడికి ఫోన్‌ను అందజేస్తున్న ఎస్ఐ దామోదర్


తునికి శ్రీ నల్లపోచమ్మ ఆలయ హుండిని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

## శ్రీనల్లపోచమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.6.74 లక్షలు

**కౌడిపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ. 6.74 లక్షలు వచ్చినట్లు ఇన్‌చార్జి ఈవో రంగారావు తెలిపారు. బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా దేవదాయ, ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమి షనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హుండి లెక్కింపు నిర్వహించారు. ఈ సంద ర్భంగా రంగారావు మాట్లాడుతూ గడిచిన నాలుగునెలలకు సంబంధించి తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయ హుండీని లెక్కించగా రూ.6,74,073 వచ్చిందన్నారు. ముందుగా ఆలయనికి విచ్చేసిన ఉమ్మడి జిల్లా దేవదాయ,ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కు అర్చకులు శివప్ప, ఇన్‌చార్జి ఈవో పూర్ణ కుంభంతో స్వాగతం పలికి పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. హుండి ద్వారా వచ్చిన ఆదాయాన్ని అమ్మవారి బ్యాంక్ ఖాతలో జమ చేసి, ఆలయ అభివృద్ధికి ఉపయోగించడం జరుగుతుందని చెప్పారు. కాగా నల్ల పోచమ్మ ఆలయం వద్ద భక్తులకు సౌకార్యర్థం మరుగుదొడ్లు, మూత్రశాలలు, వసతి గృహాలను నిర్మించ టానికి పెద్ద మొత్తంలో నిధులు అవసరమైనందున దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పెద్ద మొత్తంలో విరాళాలను అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, రాజేష్, మాజీ చైర్మన్లు సాయాగౌడ్, గోపాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**కొల్చారం, మార్చి 26 ప్రభాతవార్త :** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల వడ్డేరకాలనివాసి పేద కుటుంబానికి చెందిన ముద్దంగుల శేఖులు కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్‌గౌడ్(గజిని) అంత్యక్రియలకు మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు, కొమ్ముల రాజాగౌడ్ 2 వేల 500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల యాదగౌడ్, సాయిని సిద్ధిరాములు, పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, చింత కుంట ఏగొండ, నాగరాజు గౌడ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

## విధులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### - డిడబ్ల్యూవో హైమావతి

**కౌడిపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాల విధులో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని డిడబ్ల్యూవో హైమావతి హెచ్చరిం చారు. బుధవారం మండల పరిధిలోని ఆయా గ్రామాలను డిడబ్ల్యూవో, సిడి పిఓ వేరువేరుగా అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిం చారు. కౌడిపల్లిలోని 2,3,5వ కేంద్రాలను డిడబ్ల్యూవో హైమావతి ఆకస్మికం గా తనిఖీ చేయగా, తిమ్మాపూర్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని సిడిపివో హేమాభార్గవి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, అంగన్‌వాడి కే ంద్రంలోని ప్రిస్కూల్ కార్య క్రమాలను పరిశీలించి,పరిసరాల పరిశుభ్రత మరియు ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని పరి శీలించారు. అంగన్‌వాడికేంద్రంకు వచ్చే పిల్లలు, తల్లులతోపాటు డిడబ్ల్యూవో, సిడిపివోలు కలసి కూర్చుండి ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని తిన్నారు. కేంద్రంలో ప్రతిరోజు ఆరోగ్య లక్ష్మి భోజనం మెనూ ప్రకారం వండాలని వారు అంగన్‌వాడి టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు అంగన్‌వాడీ టీచర్లు, అయాలు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలు చేసిన డిడబ్ల్యూఓ హైమావతి

# కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం

### ఎంఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, మార్చి 26(ప్రభాతవార్త):** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పాలనలో మొదలుకొని ప్రస్తుత 15 నెలల కాలంలో గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, కెసిఆర్ పదేళ్లకాలంలో జరిగిన అభివృద్ధి పై చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు చర్చకు రావాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ సవాల్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లా డుతూ దశాబ్ద కాలం పాటు గజ్వేల్‌ను పాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. కెసిఆర్ పదేళ్ళ పాలనలో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టారని, గజ్వేల్ నియోజకవర్గ ప్రజ లకు కావాల్సిన బతుకుదెరువు మార్గాలన్నీ కూడా కెసిఆర్ కల్పించారన్నారు. ఒకనాడు కరువుకు అలవాటైన గజ్వేల్ నేడు అన్నపూర్ణగా మారింది అంటే దానికి కారణం కెసిఆర్ దూరదృష్టి మాత్రమే అన్నారు. కెసిఆర్ పాలనలో మొదటి 5 సంవ త్సరాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సాక్షి


మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

అన్నారు. గతంలో అనేక సందర్భాలలో కెసిఆర్ అభివృద్ధిని పొగిడిన సందర్భాలు నర్సారెడ్డి మరిచి పోయి మాట్లాడడం సరైందికాదన్నారు. నర్సారెడ్డి ఎమ్మెల్యేగా ఉండి గతంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు మంత్రులుగా ఉండి చేయలేని అనేక సమస్య లకు కెసిఆర్ పరిష్కారం చూపారని, అవి ప్రజల అనుభవంలో ఉన్నాయన్నారు. పదే పదే కెసిఆర్‌ను విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ పోరాటంలో అయినా అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పనిచేసే నాయ కుడు హరీష్‌రావు అన్నారు. కెసిఆర్, హరీష్‌రావు మీద పొద్దుపోవడం మాని ప్రజల కోసం పనిచేస్తే బాగుంటుందని, లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో మీకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొమురయ్య, ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు భాస్కర్, రామ స్వామి యాదవ్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పాలలోనే కరవు

### -బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య

**జగదేవ్‌పూర్, మార్చి 26(ప్రభాతవార్త):** మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కరువు ముంచుకొస్తుందని, నీళ్లు లేక పొలాలు ఎండిపోయి రైతులు లబో దిబో మంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, రైతులకు సాగునీరు అందించకపోవడంతో రైతులు పంటలకు నిప్పు పెట్టుకునే దౌర్భాగ్యస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని మండిపడ్డారు. గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విమర్శలు చేసే అర్హత లేదని, అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదని అన్నారు. రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇంతవరకు మాఫీ పూర్తి చేయలేదన్నారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు సాగునీరు అందించి గుంటెడు భూమి కూడా ఎండిపోకుండా రైతులను ఆదుకున్నారన్నారు. ఇప్పటికైనా కెసిఆర్‌ను, బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం మానుకొని ప్రజల ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ఆలోచన చేయాలని అన్నారు.

## పేదలకు వరం ఇందిరమ్మ ఇళ్ల పథకం


ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేటాయించిన భూమిని పరిశీలిస్తున్న నేతలు

**చిన్నకోడూరు, మార్చి 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు గత నెలలో ఐకెపి అఫీస్ అవరణలో వెనుక భాగంలో ప్రజలకు కనిపించకుండా నిర్మిస్తున్నారని అట్టి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులు ఎంపిడిఓకు వినతి పత్రం అందజేశారు. దీంతో ఈ విషయాన్ని నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుల దృష్టికి తీసుకెళ్లినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ తెలిపారు. స్పందించిన తహశీల్దార్ తహశీల్దార్ ఆఫీస్ ఎదురుగా ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు భూమి కేటాయించిన తహశీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వరం లాంటిదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పర్శరాం, రాజేష్, జయంత్, వినోద్, రాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాల్వను ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న రైతులు

**చిన్నకోడూరు, మార్చి 26,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బెల్లం కుంటలోకి సాగు నీళ్లు రాకుండా కాలువను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం చిన్నకోడూరులో వారు మాట్లాడారు. చెరువు కింద దాదాపుగా 200 మంది రైతులు ఉన్నారని తెలిపారు. సాగునీరు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డామని ఇటీవల మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్వయం కృషితో ఇరిగేషన్ అధికారుల ద్వారా కాలువ తీయించి అందులో పైపులు వేసి పక్షం రోజుల క్రితం సాగునీరు వదలగా మంగళ వారం రాత్రి కొంత మంది కాలువ పైపులను బండరాళ్లతో మూసివేసి వృధా కాకుండా నీరును అపుకునే సంచులను ధ్వంసం చేశారు. అధికారులు స్పందించి బెల్లంకుంట నిండేలా సాగునీరు వదిలి కాలువను ధ్వంసం చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో రైతులు రెడ్డి రాజిరెడ్డి, గడ్డమీద రాజేశం,జంగిటి అనందం, ఎదుల్ల ఆశోక్‌రెడ్డి, ఎదుల్ల శ్రీనివాస్‌రెడ్డి, కుందేళ్ల దశరథం, జంగిటి శ్రీనివాస్, గోపాల్ గోపయ్య, శేఖర్, ఇట్టబోయిన బాలపోచయ్య, ఇట్టబోయిన కనకయ్య, ఉప్పరబోయిన శంకర్,రాజు, వికాస్, జంగిటి శ్రీశైలం, రాజు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హనుమాన్‌దాస్



హనుమాన్‌దాస్‌ను సన్మానిస్తున్న కార్యవర్గ సభ్యులు

**గజ్వేల్, మార్చి 26 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం బుధవారం టిఎన్‌జిఓ భవనం లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా దేవసాని హనుమాన్ దాస్, ప్రధాన కార్యదర్శిగా బి.అనిల్, ఉపాధ్యక్షులుగా ఎండి.పాషా, బి.శేఖర్, కోశాధికారిగా ఎన్.శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా బి.రామకృష్ణ, పి.వెంకట్‌గౌడ్, ప్రచార కార్యదర్శిగా నవీన్, హరిగౌడ్, సలహాదారులుగా సిహెచ్.నారాయణ, సోషల్ మీడియా కన్వీనర్‌గా కరుణాకర్, కార్యదర్శు లుగా నరేష్, నర్సింలు, వెంకటేష్, కరుణాకర్, సునీల్, రేఖలను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హనుమాన్‌దాస్ మాట్లాడుతూ ఫ్లెక్సీ వ్యాపారులు నష్టాలభారిన పడుతున్నారని, ఇటీవల ఫ్లెక్సీ ముడిసరుకు ధరలు విపరీతంగా పెరిగినందున ధరలు పెరిగాయన్నారు. ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసి యేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రుణపడి ఉంటానన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి

### -మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య

**గజ్వేల్ టౌన్, మార్చి 26 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య సూచించారు. బుధవారం మిషన్ భగీరథ ఈఈని కలిసి పట్టణంలో ఉన్నటువంటి నీటి అంతరాయం గురించి వివరించారు. అనంతరం మున్సిపల్ వాటర్ లైన్‌మెన్‌లతో కలిసి వార్డుల్లో పర్యటించి నీటి సమస్యను తెలుసుకున్నారు. అలాగే పట్టణంలోని బాలుర, బాలికల ఎడ్యుకేషన్‌హబ్, కెజిబివి రెసిడెన్షియల్ పాఠశాలల్లో పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా పట్టణ ప్రజలు నీటిని వృధా చేయకుండా ఓపెన్ టాప్స్ కాకుండా వాటికి నాళాలను బిగించుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈఈ రాజు, ఏఈఈ శ్రీధర్, మున్సిపల్ ఏఈఈ మహేష్, మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.


నీటి సంప్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

## అయ్యప్పస్వామిని దర్శించుకున్న మిథున్‌రెడ్డి



ఆలయంలో పూజలు చేస్తున్న ఏపి.మిథున్‌రెడ్డి

**షాద్‌నగర్, మార్చి 26, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండల శివారులో పునఃనిర్మించిన అయ్యప్పస్వామి ఆలయ ప్రారంభోత్సవానికి మహబూబ్‌నగర్ కాంగ్రెస్ యువనాయకుడు ఏపి.మిథున్‌రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు ఏపి మిథున్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెంజర్ల శేఖర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, గోవర్ధన్‌గౌడ్, యువసత్తా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు తప్ప పైసలు చెల్లిండంలేదు



కూలీలతో మాట్లాడుతున్న సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్

**జిల్లెడుచౌదరిగూడ, మార్చి 26, ప్రభాతవార్త:**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిపథకంలో పనిచేస్తున్న కూలీలను పనులు చేయిస్తున్నారు. కాని పైసలుమాత్రం చెల్లించడంలేదని సిపిఐ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ అన్నారు. బుధవారం బికెఎంయు జిల్లా కోశాధికారి ఎం.కృష్ణతో కలిసి మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఎండలో చేతులకు బొబ్బలు రాగా పనులుచేస్తుంటే ప్రభుత్వం ఎందుకు కూలీడబ్బులు చెల్లించడంలేదో చెప్పాలని ఆయన అన్నారు. కూలీలకు పనిప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కూలీలు కష్టించిపనిచేసినా రెండువందలకుమించి కూలీ రావడం లేదని అన్నారు. కొలతలతో సంబంధంలేకుండా రోజుకు రూ.700లు చెల్లించాలని ఆయన డిమాండ్‌చేశారు. అలాగే రెండువందలరోజుల పని దినాలు కల్పించి, పనిముట్లు సరఫరాచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం నాయకులు రంగయ్య, బుచ్చయ్య, అంతయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల అయిలయ్యకు మంత్రిపదవి కేటాయించాలి
**-యాదవసంఘం రాష్ట్రకార్యదర్శి దామోదర్‌యాదవ్**



మాట్లాడుతున్న దామోదర్‌యాదవ్

**షాద్‌నగర్, మార్చి 26, ప్రభాతవార్త:**
మంత్రి వర్గ విస్తరణలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 70 లక్షల జనాభా గల గొల్ల కురుమలు ఉన్నారని, సామాజిక సమీకరణాల ప్రకారం కురుమ, యాదవుల జనాభా గణాంకాల ప్రకారం ఎంత మందిమో మంత్రి వర్గంలో, క్యాబినెట్‌లో అంత వాటా కావాలని, దాని ప్రకారం బడుగు బలహీన వర్గాల నేత బీసీ నాయకుడు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇచ్చి తెలంగాణ గొల్ల కురుమల ఆత్మగౌరవాన్ని గౌరవించాలని యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్ కోరారు. బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ కురుమ యాదవుల కులం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రస్తుత విప్ బీర్ల అయిలయ్య ఒక్కడే ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రకారం రెండవ స్థానంలో ఉన్న కురుమలు ఉన్నారని, కురుమల ప్రతినిధి బీర్ల అయిలయ్యకు మంత్రి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంజన్ యాదవ్, చెన్న కేశవులు యాదవ్, తిరుమలేష్ యాదవ్, సాయికుమార్ యాదవ్, రమేష్ యాదవ్, భాను ప్రకాష్ యాదవ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహులు

**జిల్లేడుచౌదరిగూడ, మార్చి 26, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు ఇచ్చినమాటపై కట్టుబడి ఉండాలని బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు క్యాత్రమోని నర్సింలు అన్నారు. బుధవారం చౌదరిగూడ మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలప్రచారంలోభాగంగా కామారెడ్డిలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చినమాటకుకట్టుబడి ఉండి నేడు జరుగుతున్న క్యాబినెట్ విస్తరణలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్‌చేశారు. అదేవిధంగా బిసిలలో ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఇరవైవేలకోట్లరూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. రాష్ట్రస్థాయిలో నియామకం చేయాల్సిన ప్రతి అంశంలో ఇచ్చిన డిక్లరేషన్ అనుసరించి నియామకాలుచేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే నిరుద్యోగబిసిలకు మొదటిప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. బిసి గొల్లకురుమలు, యాదవులు గతంలో గొర్లకు డిడిలు కట్టారని వాటిని పునఃపరిశీలించి త్వరగా గొర్రెలపంపిణీ చేయాలనితెలిపారు. ఈకార్యక్రమంలో ధీమా గణేష్, బంగారు రాంచంద్రయ్య, మోతిలాల్, ఘనపూర్ నరసింహులు, జాంగిర్, పాండు, అజయ్, శివరాజ్, సత్యం పాల్గొన్నారు.

## జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడి ఎన్నిక

**వికారాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా నూలి బస్వరాజ్ పటేల్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి ఎన్నిక నిర్వహించగా జిల్లా న్యాయవాదులందరు నూలి బస్వరాజ్ పటేల్‌కు మద్దతుతెలిపి అధ్యక్షుడిగా ఎన్నికచేశారు. పోలీస్ వెంకట్‌రెడ్డి కార్యదర్శిగా, మోహన్‌రాథోడ్ కోశాధికారిగా, పరమేశ్ క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా ఎ న్నుకున్నట్లు ఎన్నికల అధికారి శుక్లవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు నూలి బస్వరాజ్ పటేల్ మాట్లాడుతూ, తనను ఏకగ్రీవ ఎన్నుకున్నందుకు జిల్లా న్యాయవాదులందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా న్యాయవాదుల సమస్యలు పరిష్కరానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి
**-సహకార సంఘం చైర్మన్ రాజేందర్**




సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రాజేందర్‌రెడ్డి

**యాచారం, మార్చి 26, ప్రభాతవార్త:**
ప్రాథమికవ్యవసాయ సహకారసంఘం అభివృద్ధికి రైతులందరు సమష్టిగా సమన్వయంతో సహకరించాలని సహకారసంఘంచైర్మెన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డిఅన్నారు. బుధవారం యాచారంమండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. సంఘాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకపోవడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని అన్నారు. రైతులు తీసుకున్న ఋణాలనుసకాలంలోతిరిగిచెల్లిస్తే మిగతారైతులకు ఋణాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు అందరు ఈవిషయాన్ని అర్థంచేసుకొని సకాలంలో బకాయిలనుచెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మొండిరైతులు తీసుకున్నఋణాలను తిరిగిచెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయి ఇతరరైతులకు ఋణాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈవిషయాన్ని అందరు అర్థంచేసుకోవాలని అన్నారు. అర్హులైన రైతులందరికీ కాంగ్రెస్‌ప్రభుత్వం రైతుభరోసా ఇచ్చే విధంగా కృషిచేయాలని అన్నారు. చిన్న,సన్నకారు రైతులందరికీ ఋణాలు ఇచ్చి ఆదుకుంటున్నామని అన్నారు. రంగారెడ్డిజిల్లాలోనే యాచారంమండలం సహకారసంఘం రుణాలవసూళ్ళలో ముందుందని అన్నారు. ఇప్పటివరకు 40శాతంవసూలుచేశామని అన్నారు. సహకారసంఘం ద్వారా 1850మందికి పంట ఋణాలు ఇవ్వగా 883మంది రైతులకు మాత్రమే రైతుభరోసా వచ్చిందన్నారు. మిగతారైతులకు రాలేదనిచెప్పారు. ఈనెల 31లోగా ఋణాలు చెల్లించి ఆదుకోవాలని అన్నారు. వ్యవసాయపంటలలో మందులను పిచికారీ చేయడానికి రైతులు ఒప్పుకుంటే డ్రోన్‌మిషన్ తెస్తామని అన్నారు. దాని ఖరీదు 12లక్షలరూపాయలు ఉంటుందని చెప్పారు. ఎకరాకిఇంతఅమౌంట్ రైతులుచెల్లించాల్సి ఉంటుందని అన్నారు. రైతులకు సహకార సంఘంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. అసైన్‌మెంట్‌భూములకు సహకారసంఘంలో ఋణాలు ఇవ్వడం కుదరదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహకారసంఘం డైరెక్టర్లు మక్కపల్లి స్వరూపశ్రీనివాస్, మద్దెల శశికళసత్యనారాయణ, కంబాలపల్లి మల్లారెడ్డి, అంబోజి లక్ష్మయ్య, కొండాపురం కలమ్మ, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీడైరెక్టర్లు మస్కు నరసింహ, అక్బర్, సహకార సంఘం సిఈఓ నాగరాజు, సిబ్బంది మహేష్, గణేష్, శ్రీనివాస్, ఆనంద్, అమృత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



పాడైన టమాటాపంటను పరిశీలిస్తున్న అధికారులు

**నవాబుపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
ఇటీవలకురిసిన అకాలవర్షాలకు పాడైనపంటలను ఉద్యానవనశాఖ, వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం మీనపల్లికలాన్, నవాబుపేటగ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అధికంగా పాడైన కూరగాయలు, ఉల్లిగడ్డ, టమాట, ఆకుకూరలపంటలను వారుపరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంటనష్టాన్ని అంచనావేశారు. ఈసందర్భంగా ఉద్యానవనశాఖ అధిరారి అక్షితరెడ్డి మాట్లాడుతూ మీనపల్లికలాన్‌లో దాదాపుగా 8ఎకరాల్లో జొన్నపంట, 12ఎకరాల్లో ఉల్లిగడ్డపంటలు పూర్తిగాపాడవటం గుర్తించినట్లు ఆమెచెప్పారు. నవాబుపేటలో 22గుంటల టమాటపంట వడగళ్ల వానలకు పాడయిందని తెలిపారు. మండల వ్యాప్తంగా పంటలను క్షేత్రస్థాయిలోపరిశీలించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఆమె అన్నారు. తదుపరి చర్యలు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉంటాయని చెప్పారు. చేతికి అందివచ్చినపంటలు ఆకాల వర్షానికి బలైపోయాయని రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఆదుకోవాలనికోరారు. కంటితుడుపుచర్యలు కాకుండా తగిన నష్టపరిహారం అందించాలని వారు కోరారు. అధికమొత్తం పెట్టుబడులు పెట్టి పంటలను సాగుచేశామని వారు అన్నారు. ఊహించని నష్టం జరిగిందని విచారం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో ఏఈవో పవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఘనంగా ధ్వజారోహణం
**-పెద్ద శేషవాహనంపై దర్శనమిచ్చిన శ్రీనివాసుడు**



విశేష అలంకరణలతో దర్శనమిస్తున్న శ్రీనివాసుడు

**కొడంగల్, మార్చి 26, ప్రభాతవార్త:**
కొడంగల్ శ్రీమహాలక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లోభాగంగా అంకురార్పణతో ప్రారంభమైన ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రధానంగా ధ్వజారోహణం, తిరుచ్చి ఉత్సవాన్ని టిటిడి అర్చకులు బాలాజీ ప్రత్యేక పూజలతో చేపట్టారు. ఉదయం 5:35 గంటల ప్రాంతంలో కన్యాలగ్నంలో శాస్త్రోక్తంగాజరిగిన ధ్వజారోహణఘట్టంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ మధ్య పూజా కార్యక్రమాలు శాస్త్రోక్త ంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో సుప్రభాతసేవతో తిరుచ్చి ఉత్సవం అనంతరం అర్చకులు ప్రత్యేకపూజలు, ఉత్సవమూర్తుల అభిషేకం తదితర పూజాకార్యక్రమాలను నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవేంకటేశ్వరసా ్వమివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుడిని కొత్తవస్త్రంపై లిఖించి పూజలు చేసి ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించి, స్వామివారి అలంకరణలతో ఉత్సవమూర్తుల ఊరేగింపునుచేపట్టారు. సాయంత్రం వేళల్లో పెద్దశేషవాహనంపై శ్రీనివాసుడు సతీసమేతంగా జాతరస్థలం వరకు వీధుల మీదుగా దర్శనం కల్పించారు. రాత్రి వేళల్లో స్వామివారి ఉయ్యాలసేవ ప్రత్యేకతను సంతరించుకుంది.

## రామోజీ ఫిలింసిటీలోని పేదల భూములు పేదలకు కేటాయించాలి
**-వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్**

**షాద్‌నగర్, మార్చి 26, ప్రభాతవార్త:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలపరిధిలోని నాగన్‌పల్లి గ్రామంలోని సర్వేనెంబర్లు 189,203లో 577మంది పేదలకు ప్రభుత్వం ఇళ్లపట్టాలు మంజూరుచేసిందని, ఈభూములను రామోజీ ఫిలింసిటీ యాజమాన్యం కబ్జా చేసిందని, పేదలకు మరొకచోట భూములు కేటాయిస్తానని నమ్మించి మోసం చేసిందని, అనేకసంవత్సరాలుగా వేచిచూసిన పేదలు తమకు కేటాయించిన భూములమీదకువెళ్లకుండా పోలీసులు అడ్డుకోవాలని వ్యవసాయకార్మికసంఘం రంగారెడ్డిజిల్లాకమిటీ తీవ్రంగాఖండిస్తున్నట్లు కార్మికసంఘం జిల్లాఉపాధ్యక్షుడు శ్రీనునాయక్ పేర్కొన్నారు. పేదలను అడ్డుకోవడమే కాకుండా వారిపై లాఠీ చార్జిచేసి వారిని భయభ్రాంతులకు గురిచేసిందని, పేదలకు న్యాయంచేయాలని పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని శ్రీనునాయక్ పేర్కొన్నారు. పేదలభూములను కబ్జాచేసినవారిని వదిలేసి, వారికి న్యాయం జరగాలని పోరాటం చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, తదితర నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనాప్రభుత్వం, రామోజీఫిలింసిటీ యాజమాన్యం చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు వెంటనే వారి భూముల పొజిషన్ చూపించాలని కోరారు. రామోజీ ఫిలింసిటీ యాజమాన్యం పేదలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన సిపిఎం నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పొంగులేటిని బర్తరఫ్ చేయాలి
**-సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

**శంకర్‌పల్లి, మార్చి 26, ప్రభాతవార్త:**
మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని రాష్ట్రప్రభుత్వం మంత్రివర్గంనుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలోని అతిథిగృహంలో సిపిఎంపార్టీ శంకర్‌పల్లి మండల ముఖ్య నాయకుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. కొండకల్ తండాలోగల సర్వేనెంబర్ 392లో 217 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం పై అసైన్మెంట్ చట్టప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈసర్వే నంబర్ను నిషేధితజాబితాలోపెట్టాలని అన్నారు. సర్వేనెంబర్363,369,377,391లలో గల భూమిపై గిరిజనులు అనేక సంవత్సరాలు ఆధారపడి బతుకుతున్నారని ఈభూమిని కొమ్మ విక్రమ్‌రెడ్డి, అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం ఆంధ్రప్రదేశ్ అసైన్మెంట్‌చట్టాన్ని తుంగలోతొక్కి దురాక్రమణచేస్తున్నారని అన్నారు. అదే విధంగా గిరిజనులకు సంబంధించిన పిటి భూములపైనకూడా అపర్ణ కన్స్ట్రక్షన్ యాజమాన్యం కొమ్మ విక్రంరెడ్డి కలిసి రాష్ట్రరెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అండదండలతో భూములు కాజేయాలని చూస్తున్నారని అన్నారు. కాబట్టి వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం, కొమ్మ విక్రంరెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో వేలమంది పేదవారితో అక్కడ గుడిసెలువేసి పేదవారికి పంచుతామని అన్నారు ఈకార్యక్రమంలో సిపిఎం మండలనాయకులు మల్లేష్, శ్రీనివాస్, రాములు, ఎల్లారెడ్డి, శ్రీనివాస్, నరసింహులు పాల్గొన్నారు.

## మతసామరస్యం కోసం ఇఫ్తార్ విందులు
**-ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్**

**శంషాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:**
ఇఫ్తార్‌విందులు మత సామరస్యానికి ప్రతీక అని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ పేర్కొన్నారు. శంషాబాద్ మండలకాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్ నర్కుడలో బుధవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందూ ముస్లింలు అనాదిగా సోదరభావంతో జీవిస్తున్నారని ఆపరంపరను అలాగే కొనసాగించాలని కోరారు. వరుసగా 13వ ఏట ఇఫ్తార్‌విందు ఏర్పాటుచేసిన శేఖర్ యాదవ్‌ను ఆయన అభినందించారు. యువకుడు శేఖర్‌యాదవ్‌కు రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉండాలని ఆశిస్తున్నట్లు జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ తెలిపారు. ఇఫ్తార్‌విందులో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్, మున్సిపల్‌కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ బండి శ్రీకాంత్‌యాదవ్, బంగారం కుమార్, తొంట అశోక్, గడ్డం మల్లేష్‌యాదవ్. మైనార్టీ నాయకులు గౌస్ అలీబేగ్, నసిరుద్దీన్, తాజ్‌బాబా. ముఖిద్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి ముందు సిసి కెమెరాలను అమర్చుకోవాలి
**-ఒక్క సిసి కెమెరా వందమందితో సమానం**
**-చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌భూపాల్**



రావులపల్లి గ్రామంలో సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్

**చేవెళ్ల, మార్చి 26, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు తమ ఇంటిముందు సిసి కెమెరాను అమర్చుకోవాలని, ఒక్క సిసి కెమెరా వందమందితో సమానమని చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ భూపాల్ సూచించారు. చేవెళ్లమండలంలో రావులపల్లిగ్రామంలో సిసి కెమెరాలు గత రెండు సంవత్సరాలుగా పనిచేయకపోవడంతో గ్రామస్థుల సహకారంతో సిసి కెమెరాలను బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రారంభించారు. నూతనంగా మరికొన్ని సిసి కెమెరాలను అమర్చారు. ఈ సందర్భంగా చేవెళ్లసర్కిల్‌ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌భూపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటిముందు సిసి కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రధాన రహదారుల్లో సిసి కెమెరాలను ఏర్పాటుచేయడంమూలంగా నూతనంగా గ్రామంలోకి ఎవరువచ్చినా పసిగట్టవచ్చన్నారు. చేవెళ్ల మండలంలో ప్రజల సహకారంతో పోలీసులు ప్రతి గ్రామంలో నిఘానేత్రాలను ఏర్పాటుచేశామన్నారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారని చెప్పారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్‌మాళ్లలో సిసికెమెరాలుఅమర్చుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చేవెళ్ల మండలంలోని ప్రతి గ్రామంలో దుకాణాల వద్ద, ఫాంహౌస్‌ల వద్ద వాచ్మెన్, సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. చేవెళ్లమండలంలోని ప్రతిగ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకురావాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని, డ్రైవింగ్ లైసెన్స్‌లేకుండా వాహనంనడపడం నేరమన్నారు. వాహన యజమానులు తమ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అపరిచితవ్యక్తులు తిరుగుతున్నట్లు అనుమానం కలిగితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్, చేవెళ్ల సిఐ ఫోన్ నెంబర్ 9440627356కు సమాచారం ఇవ్వాలని చేవెళ్లసర్కిల్‌ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌భూపాల్ తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల ఎస్‌లు శ్రీకాంత్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, శిరిష, రావులపల్లి మాజీసర్పంచ్ రాంచంద్రయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ నాగిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ వార్డు సభ్యులు కావలి సత్యనారాయణ, చందన్‌వెల్లి ఆశోక్, చాకలి జంగయ్యలు పాల్గొన్నారు.

## విద్యార్థులే..ఉపాధ్యాయులైన వేళ




ఉపాధ్యాయ విద్యార్థులతో ఎంఈఓ, ఉపాధ్యాయులు

**దుద్యాల్, మార్చి 26, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఆలేడ్‌గ్రామంలో మండలపరిషత్ ప్రాథమికపాఠశాలలో బుధవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఒకరోజు పాఠాలు బోధించారు. జిల్లా కలెక్టర్‌గా నితిన్, డిఈవోగా అనుశ్రీ, ఎంఈఓగా శ్రీజ, ప్రధానోపాధ్యాయులుగా ప్రవీణ్ విధులు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులందజేశారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా దుద్యాలమండల ఎంఈఓ విజయరామారావు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌతమి కుదురుమల్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పెరటి కోళ్ల పెంపకంతో అధికలాభాలు
**-డిఆర్‌డిఓ శ్రీలత**

**రంగారెడ్డి అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త:**
పెరటికోళ్లపెంపకంతో అధికలాభాలుపొందవచ్చని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎల్.శ్రీలత అన్నారు. ఉపాధిహామీ నిధులతో మంజూరై నిర్మించిన తల్లికోళ్లపెంపకంషెడ్‌ను ఇబ్రహీంపట్నంమండలంలోని ఎలిమినేడు గ్రామంలోప్రారంభించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూజిల్లాలోని ప్రతిమండలం, గ్రామం ఒకటిచొప్పున మహిళాసంఘాల ద్వారా లబ్ధిపొంది, తల్లికోళ్ల పౌల్ట్రీఫామ్ నిర్వహించుకుంటున్న మహిళాసభ్యులకు ఉపాధిహామీ నిధులతో 2లక్షల 99వేల రూపాయల విలువ కలిగిన కోళ్లషెడ్డును మంజూరు చేసినట్టు ఆమె తెలిపారు. అందులోభాగంగా బుధవారం ఎలిమినేడుగ్రామంలో మహిళాసంఘసభ్యురాలు బుట్టి రాధికకు మంజూరైన పౌల్ట్రీషెడ్‌ను ప్రారంభించారు. ఈషెడ్డులోనే చిన్నకోళ్ల పిల్లను తయారుచేసి జిల్లాలోని నాటుకోళ్ల పెంపకందారులకు కోడిపిల్లలను సరఫరాచేయనున్నట్లు తెలిపారు. మహిళాసంఘాల ద్వారా పాడి పరిశ్రమ నిమిత్తం లోన్లు తీసుకున్నవారికి పశువులషెడ్డు నిర్మాణానికి ఉపాధిహామీ పథకం ద్వారా ఒక్కొక్కరికి 83వేలరూపాయలు మంజూరు చేయనున్నట్టు తెలియజేసినారు. గ్రామంలోని చెరువులు, కుంటకట్టలను బలోపేతం చేయడానికి నీటినిల్వ సామర్థ్యంపెంచడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలియజేసినారు. రోజువారివేతనం 300రూపాయలు వచ్చే విధంగా కూలీలందరూ కూడా పనిచేసి మంజూరైన మొత్తంనిధులను వినియోగించుకోవాలని కూలీలకుతెలిపారు. కార్యక్రమంలోఇబ్రహీంపట్నం క్లస్టర్ ఏపిడి నరేందర్‌రెడ్డి, ఎంపిడివో వెంకటమ్మ, ఏపిఓ బి.తిరుపతాచారి ఈసి రవికుమార్, ఏపిఎం రవీందర్, సిసి నరసింహ పంచాయతీ కార్యదర్శి రవీందర్, సాంకేతిక సహాయకురాలు సునంద ఫీల్డ్ అసిస్టెంట్ తొట్ల దాసు పాల్గొన్నారు.

## అయ్యప్ప క్షేత్రం..భక్తజన సంద్రం..



అయ్యప్ప విగ్రహప్రతిష్ఠలో పూజలుచేస్తున్న రాజీవ్‌తంత్రిస్వామి

**నందిగామ, మార్చి 26, ప్రభాతవార్త:**
నందిగామ మండలకేంద్రంలో ఉన్న శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం క్షేత్రం భక్తజనసంద్రమైంది. బుధవారం నూతనంగానిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుస్వామి గిరీష్‌నాయర్ ఆధ్వర్యంలో అయ్యప్ప విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం శబరిమల అయ్యప్పదేవాలయ ప్రధానపూజారి బ్రహ్మశ్రీ కంతరు రాజీవ్‌తాంత్రిస్వామిచే అత్యంతభక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా కొనసాగింది. అనంతరం ఆలయంలో బండోనిగూడ మాజీ సర్పంచ్ జట్ట కుమార్ సొంతఖర్చులతో నిర్మించిన అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేడుకల సందర్భంగా ఆలయకమిటీ భక్తజనకోటికి అన్నదానం నిర్వహించారు. వేడుకలకు వివిధప్రాంతాలనుండి వచ్చినభక్తజనంతో ఆలయం కిక్కిరిసిపోయింది. వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీజెడ్పీ వైస్‌చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపిపిలు శివశంకర్‌గౌడ్, పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, చెక్కల ఎల్లయ్య, ఆలయకమిటీ అధ్యక్షుడు జిల్లెల్లబాల్‌రెడ్డి, మాజీసర్పంచులు జిల్లెల్ల వెంకట్‌రెడ్డి, రామన్న, కె.శ్రీనివాస్‌గౌడ్, కొమ్ము కృష్ణ, జటావత్ రాజునాయక్, నాయకులు జిల్లెల్ల రామ్‌రెడ్డి, అడ్వకేట్ బసప్ప, జిల్లెల్ల జనార్దన్‌రెడ్డి, విక్రమ్‌శర్మ, రవీందర్‌రెడ్డి, జిల్లెల్ల దామోదర్‌రెడ్డి, కె.సదానందగౌడ్, జంగ నరసింహులు యాదవ్, చంద్రపాల్‌రెడ్డి, దేపల్లె కుమార్‌గౌడ్, తులసిరామ్, సిద్దాపూర్ శేఖర్‌రెడ్డి, గబ్రు చౌహన్, సి.నర్సింలు, బి.సుదర్శన్‌గౌడ్, కావలి కృష్ణ, లింగం, మంకాల శ్రీశైలం, దార సురేష్, మేక్కం రాజు, తులసిరామ్, ఏకుల వెంకటయ్య, ప్రభయ్య, కొమ్మ వెంకటయ్య, శ్రీకాంత్‌గౌడ్, బి.జంగయ్యగౌడ్, హరిజీవన్, ఎమ్మార్వోరాజేశ్వర్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సిహెచ్ రామయ్య, ఎస్సైలు గోపాలకృష్ణ, దేవరాజ్, పలువురు రాజకీయప్రముఖులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కొడంగల్ రూరల్, మార్చి 26, ప్రభాతవార్త:**
కొడంగల్ మండలపరిధిలోని టేకుల్‌కోడ్ 33కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురువారం రుద్రారం, టేకుల్‌కోడ్, అన్నారం, పాటిమీదిపల్లి, నాగారం, ధర్మపూర్, బోనమ్మతండా, బోయపల్లి తండాల్లో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మేకల దొంగలు అరెస్ట్

**ఆమనగల్లు, మార్చి 26, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన మేకల దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి గ్రామానికి చెందిన బైకనిరాజయ్యకు సంబంధించిన ఎనిమిది మేకలను ఈనెల 21న గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారు. ఈమేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదునిమిత్తం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బుధవారం మేకలను ఎత్తుకువెళ్ళిన వ్యక్తులనుపట్టుకొని స్థానిక కోర్టు జడ్జి ముందు ప్రవేశపెట్టినట్లు ఎస్సై బి.వెంకటేష్ తెలిపారు. నిందితులతో పాటు కేసులో ఉపయోగించిన కారునుకూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. కాగా మేకలు ఎత్తుకెళ్లినవ్యక్తులు మైనర్లుగా పోలీసులు తెలిపారు.

## భార్య సంసారానికిరావడంలేదని భర్త ఆత్మహత్య

**పూడూరు, మార్చి 26, ప్రభాతవార్త:**
భార్య సంసారానికి రావడంలేదని భర్త మనస్తాపంచెంది ఉరివేసుకొని ఆత్మహత్యచేసుకున్న సంఘటన వికారాబాద్‌జిల్లా పూడూరు మండలంలో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి కథనం ప్రకారం పూడూరు మండలపరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి గ్రామానికిచెందిన ఎర్ర రాకేష్(33)కు దోమమండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సరితతో గత కొంత కాలం క్రింద వివాహం అయ్యింది. అయితే తన భార్య సరిత తల్లి ఇటీవల మృతిచెందగా పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతోమనస్తాపం చెందిన రాకేష్ ఇంట్లో ఎవరూలేని సమయంలో మంగళవారం రాత్రి దూలానికి లుంగీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఇస్తారయ్య ఫిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.